నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు PAGES : 12


మంథని సభలో చిందులేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆలోచించి ఓటు వేయండి

# గ్రామాల్లో చర్చ పెట్టండి..

- రాయేదో.. రత్నమేదో గుర్తించండి
- నిజమేదో.. అబద్ధమేదో తెలుసుకోండి
- అభ్యర్థి గుణగణాలనే కాదు, పార్టీని చూడండి.. ఇప్పటి వరకు ప్రజలకు ఏం చేసిందో గమనించండి
- అడుగకుండానే అన్నీ చేస్తున్నం
- బీసీ బిడ్డగా పుట్ట మధూకర్‌ను బీసీలంతా దీవించండి
- గెలిస్తే మంథనికి ప్రత్యేక నిధుల కింద రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తం
- ప్రజా ఆశీర్వాద సభలో అధినేత కేసీఆర్ విజ్ఞప్తి

- మధ్య పేజీలో

ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, అభ్యర్థి పుట్ట మధూకర్


'ఓటు వజ్రాయుధం. మీ చేతిలో ఉండే బ్రహ్మాస్త్రం. మీ తలరాతను మారుస్తది. భవిష్యత్‌ను నిర్ణయిస్తది. అందుకే ఆషామాషీగా, అడ్డగోలుగా కాదు.. ఆలోచించి, రాయేదో.. రత్నమేదో తెలుసుకొని ఓటేయాలి.' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సూచించారు. పెద్దపల్లి జడ్పీచైర్మన్, మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్టమధూకర్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన మంథని ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడారు. 'ఈ రోజు మంథనిలో ఉన్న ప్రతి బీసీ బిడ్డకు నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్న. బీసీ బిడ్డలకు అవకాశం వస్తలేదని పేపర్లు, టీవీల్లో చూస్తున్నం. ఇప్పుడు ఓ బీసీ బిడ్డకు అవకాశం వచ్చింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఐక్యతను చాటాలి. ప్రతి బలహీనవర్గాల ఇంట్లో చర్చ జరగాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బీసీ బిడ్డ మధును గెలిపిస్తే ప్రత్యేక నిధి కింద మంథనికి రూ.వెయ్యి కోట్లు కేటాయిస్త. రోజంతా మంథనిలో ఉంట. నియోజకవర్గ అవసరాల మీద సమీక్ష పెడుదాం. మీకేం అవసరమో.. మధుకు బాగా తెలుసు. ఆయన బాగా తిరుగుతున్న వ్యక్తి. అవసరమైతే ₹వెయ్యి కోట్లు ఖర్చు చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దే బాధ్యత నాది. ఇది నా మాటగా కార్యకర్తలు గ్రామగ్రామాన ప్రజలకు వివరించాలి.' అని సూచించారు.

- కరీంనగర్, నవంబర్7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) పెద్దపల్లి (నమస్తే తెలంగాణ)


మంథని నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు పోటెత్తిన జనం

## చెల్పూర్‌ను రూ. 7 కోట్లతో అభివృద్ధి చేశా


ఎమ్మెల్యే గండ్రకు హారతి ఇచ్చి తిలకం దిద్దుతున్న మహిళ

- మానాన్న పుట్టిన ఊరు రుణం తీర్చుకున్నా
- పాలివాళ్లు నాకు వెన్నుపోటు పొడిచారు
- లీడర్ పార్టీ మారితే క్యాడర్ మారదు
- మీ ఊరిబిడ్డగా మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర

12

## ఎమ్మెల్యేగా సీతక్క ఏం చేసింది?


కొత్తగూడ మండలంలో నిర్వహించిన ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి, పక్కన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

- ప్రజా సమస్యలు పట్టించుకోనివారిని తరిమికొట్టాలె
- కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే
- పోడుదారులకు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే..
- ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి
- గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇస్తాం
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- కొత్తగూడెం మండలంలో ప్రచారం

12